


T/AP/2024/0929/688/1180

# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper





ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 45 ఎడిటర్ : జి.రాజేష్ ఆదివారం 10 మే 2026 పేజీలు : 6 వెల రూ. 4.00



# పొలిటికల్ గవర్నెన్స్ మా విధానం

- ప్రజాప్రతినిధులు, అధికారులతో రివ్యూలు
- వెయ్యికిపైగా సమస్యలు ప్రస్తావించిన నేతలు
- ప్రాధాన్యాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కారానికి చంద్రబాబు ఆదేశాలు
- 60 డిగ్రీల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరు పరిశీలన
- వారికే నేరుగా రిపోర్టులు ఇచ్చిన వైనం
- పనిచేస్తున్న నాయకులకు అభినందనలు
- సరిగా లేనివారు మారాలని నిర్దేశం

**అక్కడికక్కడే నిర్ణయాలు.. వెనువెంటనే ఆదేశాలు.. చకచకా పనులు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు నెలలుగా నిర్వహిస్తున్న సమీక్షల పర్యవసానాలివి. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా కొత్త పంథాలో చేపట్టిన ఈ సమీక్షలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. 'సూక్ష్మ పరిశీలన(మైక్రో అబ్జర్వేషన్)-స్థూల ప్రణాళిక(మ్యాక్రో ప్లానింగ్)' ప్రాతిపదికన ఇవి జరుగుతున్నాయి.**




(అమరావతి-ఐఎన్‌బిటైమ్స్

బంపర్ మెజారిటీతో గెలిచి 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. సీఎం చంద్రబాబు తరచూ.. పొలిటికల్ గవర్నెన్స్ మా విధానం అని చెబుతూ వచ్చారు. చెప్పిన విధంగానే పాలనను కొత్త పుంతలు తొక్కిస్తూ.. ఇప్పటి వరకు చేపట్టని విధంగా కొత్త తరహా సమీక్షలకు శ్రీకారం చుట్టారు. గతంలో జిల్లాల వారీగా అధికారులతో, ఎమ్మెల్యేలతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించడం చంద్రబాబుకు అలవాటు. ఈసారి పొలిటికల్ గవర్నెన్స్‌లో

మిగతా 2లో

# నేడు బాబు, పవన్ నివాసాలకు మోదీ

## సీఎంతో సమావేశం కానున్న ప్రధాని



హైదరాబాద్, ఐఎన్‌బిటైమ్స్

ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లనున్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు హెచ్ఐసీసీలో అధికారిక కార్యక్రమానికి ప్రధాని హాజరవుతారు. అనంతరం హైటెక్‌సిటీలో సింధు ఆస్పత్రిని ప్రారంభించిన తర్వాత జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి సాయంత్రం 4.40 గంటలకు చేరుకుంటారు. ఈ ఇద్దరు నేతలు ప్రత్యేకంగా భేటీ కానుండటం రాజకీయవర్గాల్లో ఆసక్తిని పెంచింది. బీజేపీ-టీడీపీల మధ్య బంధానికి ఇది తార్కాణంగా

- మిగతా 2లో

# 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



# మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ సుద్దపూసేం కాదు..

- భగీరథ్‌పై మహేంద్ర వర్సిటీలో రెండు ర్యాగింగ్ కేసులు
- బాలికపై మూడుసార్లు లైంగికదాడికి యత్నించారు 17ఏండ్ల
- బాలికకు కేంద్ర మంత్రి కొడుకు భయపడ్డడా?
- ముఖ్యమంత్రి సిట్ వేస్తరా? సీబీఐకి సిఫార్సు చేస్తరా?
- వ్యవహారంపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి
- బీజేపీ మహిళా నాయకులు స్పందించాలి
- బండిని కేంద్ర క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్



మిగతా 2లో

హైదరాబాద్, మే 9ఐఎన్‌బిటైమ్స్

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ సుద్దపూసేం కాదు.. హనీట్రాప్ చేయడానికి జేమ్స్‌బాండ్ 007 అంతకన్నా కాదు.. అతడు ఖైదీ నంబర్ 786 అని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. 'బండి సాయిభగీరథ్‌పై మహేంద్ర యూనివర్సిటీలో రెండు ర్యాగింగ్ కేసులు ఉన్నాయి, తాజాగా పేట్ బషీరాబాద్ ఠాణాలో పోక్సో కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికపై మూడుసార్లు లైంగిక దాడికి యత్నించాడు. న్యూ ఇయర్ సందర్భంగా మత్తు మందు కలిపి లైంగికదాడికి యత్నించారు' అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కానీ దొంగేదొంగ అన్న చందంగా బాలిక కుటుంబం నుంచి తనకు ప్రాణహాని ఉన్నదని బండి సంజయ్ కొడుకు కరీంనగర్ ఠాణాలో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'ఉన్నత కుటుంబానికి చెందిన మైనర్ తల్లిదండ్రులు రూ.50వేలు తీసుకుంటారా?



# ఐదు రోజుల ఉత్కంఠకు తెర

- క్లైమాక్స్‌లో ఆదుకున్న వీసీకే, ఐయూఎంఎల్
- ఐదు రోజుల ఉత్కంఠకు తెర
- పతాక సన్నివేశంలో మరింత హైడ్రామా
- రాత్రి 7 గంటలకు కేరళ ప్రయాణానికి గవర్నర్
- ఈలోపు 'మద్దతు' కోసం టీవీకే ప్రయత్నాలు
- సాయంత్రం 4కు వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు
- దారిలోనే గవర్నర్ అపాయింట్‌మెంట్ రద్దు
- ఎట్టకేలకు 6.35 గంటలకు మళ్లీ ఆహ్వానం
- ప్రమాణానికి ఓకే.. 13లోగా బలనిరూపణకు ఆదేశం
- చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణం

మిగతా 2లో

# వైద్య పరికరాల కొనుగోలు వ్యవహారంపై మంత్రి సత్య ఆదేశం

2లో

- ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని సూచన
- 'ఆంధ్రజ్యోతి' కథనాలపై స్పందన
- కార్పొరేషన్‌లో ప్రక్షాళన అవసరం



# కడపలో 'సర్కిల్' రచ్చ!



- టిప్పుసుల్తాన్ సర్కిల్ కోసం ఓ వర్గం పట్టు
- హనుమాన్ సర్కిల్ కోసం మరో వర్గం ధర్నా
- రాళ్లదాడి..పోలీస్ లాఠీచార్జి..

2లో

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
ఆదివారం 10- 05- 2026

# పొలిటికల్ గవర్నెన్స్ మా విధానం

(మొదటి పేజి (తరువాయి)

భాగంగా జిల్లాలవారీగా ఇటు ప్రజాప్రతినిధులు, అటు కలెక్టర్, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తున్నారు. సుమారు 3 నెలల కాలంలో 28 జిల్లాల్లోని ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షలు ముగించారు. ప్రతిజిల్లా సమీక్షకూ సుమారు మూడున్నర గంటల సమయాన్ని కేటాయించారు.

**పాలనే కాదు.. నేతలూ బాగుండాలి**

క్షేత్రస్థాయిలో పరిస్థితులను పూర్తిగా బేరీజు వేసుకోవడం.. పనితీరు సరిగా లేని ప్రజాప్రతినిధులకు హితబోధ చేయడం.. ఎన్నికల నాటికి మారకుంటే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని సుతిమెత్తగా హెచ్చరించడం.. తాజా సమీక్షల్లో చంద్రబాబు అనుసరించిన విధానం. నియోజకవర్గాల్లో ఏం జరుగుతోందో అంశాలను రివ్యూల్లో సదరు ఎమ్మెల్యేలకే ఆయన విడమరిచి చెప్పారు. వారు ఏయే అంశాల్లో మెరుగ్గా ఉన్నారు.. ఏయే అంశాల్లో బలహీనంగా ఉన్నారో వివరించారు. పలువురు ఎమ్మెల్యేల కుటుంబసభ్యుల పనితీరు.. వారి అనుచరుల వ్యవహారశైలి, ఎమ్మెల్యేల వ్యక్తిగత సిబ్బంది వైఖరి వల్ల చెడ్డపేరు తెచ్చుకుంటున్నారంటూ కొందరు ఎమ్మెల్యేలకు చెప్పారు. మండలాల్లో జరుగుతున్న వివిధ పరిణామాలను కూడా సీఎం ప్రస్తావించడంతో పలువురు ఎమ్మెల్యేలు ఆశ్చర్యపోయారు. ఫలానా ఎమెల్యే ఫలానా అంశాలను టచ్ చేస్తుండడం వల్ల నష్టం కలుగుతుందనే ఫీడ్‌బ్యాక్ తనకు వస్తోందని, వివాదాస్పద అంశాల జోలికి వెళ్లొద్దని సుతిమెత్తగా హెచ్చరించారు. ఇసుక, మద్యం, పేకాట క్లబ్బుల వంటి వాటి జోలికి వెళ్లవద్దని.. తప్పులు జరిగిఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. కేవలం ఒక్క సర్వే కాకుండా వివిధ సర్వేల డేటాను ఉపయోగించి డేటా ఎనలటిక్స్ ద్వారా తుది నివేదికలు సిద్ధం చేశారు. వాటిని ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో అందజేశారు. నివేదికలు కచ్చితంగా ఉండడంతో ఒక్కరు కూడా విభేదించలేని పరిస్థితి నెలకొంది.

**ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం**

దూకుడుగా ఉండే పలువురు ఎమ్మెల్యేలకు.. తొలిసారి చట్టసభల్లోకి అడుగుపెట్టినవారికి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. 2024 ఎన్నికల్లో గెలిచిన వారు.. మళ్లీ మళ్లీ గెలవాలని తాను కోరుకుంటానని, వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదని, ఈ విషయంలో దిశానిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, దానిని అందిపుచ్చుకోవాలని హితబోధ చేశారు. ఇక నేతల మధ్య గ్యాప్ తగ్గించేందుకూ ఈ సమావేశాల్లో చొరవ చూపారు. ఒకట్రెండు జిల్లాల భేటీల్లో వారి నడుమ సమస్యలను సరి చేశారు. కుటుంబ సభ్యులకు ఏ తరహాలో అయితే నచ్చచెబుతారో.. అదేస్థాయిలో చంద్రబాబు ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తున్నారు. తాను ఇంత చెప్పిన తర్వాత కూడా మారకుంటే నిరభ్యంతరంగా పక్కన పెట్టేస్తానని తేల్చేశారు. కూటమి పార్టీల మధ్య ఐక్యత ఎట్టి పరిస్థితుల్లోనూ చెడిపోకూడదని.. తాను, పవన్ కల్యాణ్ ఎలా ఉన్నామో మూడు పార్టీల క్యాడర్ కూడా అలాగే ఉండాలని సూచించారు. ఐక్యంగా ఉంటే లాభాలు కలహాలతో వచ్చే నష్టాలను ఉదాహరణలతో వివరించారు.


**సమస్యల ప్రస్తావన.. పరిష్కారాల సూచన**

రాజకీయంగానే కాదు.. పాలనాపరంగానూ జిల్లాల్లో, నియోజకవర్గాల్లోని పరిస్థితిపై సీఎం సమీక్షలు జరిపారు. జిల్లా స్థాయి సమస్యలు మొదలుకొని గ్రామస్థాయిలో కీలకంగా ఉండే సమస్యలనూ ప్రస్తావించారని.. దీనివల్ల నియోజకవర్గాల్లోని చాలా సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. రకరకాల కారణాలతో అధికారుల స్థాయిలో ఆగిపోయిన చాలా పనులకు.. సమీక్షల తర్వాత మోక్షం కలుగుతోందనే భావన వారిలో వ్యక్తమవుతోంది. గతంలో ఇలా సమావేశాలు నిర్వహించలేదని, ఈ భేటీలు చాలా ఉపయోగకరంగా ఉటున్నాయని వారితో పాటు అధికారులూ అభిప్రాయపడుతున్నారు. తమ ఇబ్బందులను నేరుగా జిల్లా అధికారుల ముందే ఎమ్మెల్యేలు చెప్పడం, వాటికి సాంకేతికంగా ఉన్న అడ్డంకులను అధికారులు వివరించడం.. వాటికి సీఎం తనదైన శైలిలో పరిష్కార మార్గాలను చూపడంతో సమీక్షలకు సార్థకత చేకూరుతోంది.

## కడపలో 'సర్కిల్' రచ్చ!

కడప/అమరావతి, మే 9 కడప నగరంలోని అల్మాస్‌పేట సర్కిల్ పేరు మార్పు వివాదానికి దారితీసింది. ఎన్నో ఏళ్ల నుంచి అల్మాస్‌పేట సర్కిల్‌గా పిలుచుకుంటున్న ఈ ప్రాంతానికి టిప్పుసుల్తాన్ సర్కిల్‌గా నామకరణం చేయాలని ఓ వర్గం డిమాండ్ చేస్తోంది. ఈ సర్కిల్ పక్కనే ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద 31 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హనుమజ్జయంతి సందర్భంగా 12న విగ్రహ ప్రతిష్ఠ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో హనుమాన్ సర్కిల్ అని రాయడం వివాదానికి కారణమైంది. శనివారం ఉదయం 9.30 గంటలకు ఇరువర్గాలు పోటాపోటీగా ఆందోళనలు ప్రారంభించాయి. మాజీ ఎమ్మెల్సీ పుత్తా న రసింహారెడ్డి, టీడీపీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేశ్‌రెడ్డి, మైనార్టీ నేత ముక్తియార్ ఇరువర్గాల మధ్య చర్చలు జరిపారు. టిప్పుసుల్తాన్ బదులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరు పెట్టాలని, లేకుంటే అల్మాస్‌పేటగానే కొనసాగించాలని ఓ వర్గం డిమాండ్ చేసింది. అయితే టిప్పుసుల్తాన్ పేరు ఉంచాలని మరో వర్గం పట్టుబట్టింది. చర్చలు జరుగుతుండగానే మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇరు వర్గాలు రాళ్లతో దాడికి తెగబడ్డాయి. ఈ దాడిలో తాలుకా సీఐ నరసింహరాజు తలకు గాయం కావడంతో కుప్పకూలిపోయారు. మరికొందరికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఇన్‌చార్జి డీఎస్పీ బాలస్వామిరెడ్డి, పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి, అక్కడి ఫ్లెక్సీలను తొలగించి 144 సెక్షన్ విధించారు. దాడులకు దిగిన అరాచకశక్తులపై చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కోరారు.

## నేడు బాబు, పవన్ నివాసాలకు మోదీ



నిలుస్తుందని రెండు పార్టీల నేతలు అంటున్నారు. తెలంగాణలో.. ప్రత్యేకించి ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, నల్లగొండ, నిజామాబాద్ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీకి ఇప్పటికీ పెద్దసంఖ్యలో అభిమానులున్నారు. 2029 ఎన్నికల నాటికి తెలంగాణలో అధికా రంలోకి రావాలన్న లక్ష్యంతో ఉన్న బీజేపీ.. తెలుగుదేశం అభిమానులకు ఒక సానుకూల సంకేతం పంపించేందుకు ఈ భేటీ ఉపకరిస్తుందని విశ్లేషకులు అంటున్నారు. ఏపీ రాజకీయ, ప్రభుత్వ వ్యవహారాలు కూడా ఈ భేటీలో చర్చకు రానున్నాయి. బీజేపీ, టీడీపీ పొత్తు సంగతి ఎలా ఉన్నా చంద్రబాబుతో ప్రధాని మోదీ భేటీ వ్యూహాత్మకమేనని బీజేపీ వర్గాలు అంటున్నాయి. దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నేతగా గుర్తింపు పొందిన చంద్రబాబుతో తమ పార్టీ సాన్నిహిత్యాన్ని సుదీర్ఘ కాలం కొనసాగించాలనుకునేలా మోదీ సంకేతం ఇచ్చినట్లుగా భావించవచ్చని బీజేపీ ముఖ్యనేత ఒకరు అభిప్రాయపడ్డారు. ఏపీలో మాదిరిగా తెలంగాణలో కూడా బీజేపీ–టీడీపీ–జనసేన కూటమి కొనసాగుతుందా లేదా? అన్నది ఇప్పుడే చెప్పలేమన్నారు. 'గతరెండు దశాబ్దాలుగా ఇక్కడ అధికారంలో లేకున్నా, పూర్వపు జీహెచ్‌ఎంసీ పరిధిలో టీడీపీకి ఓటు బ్యాంకు ఉంది. ముఖ్యంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్ తదితర నియోజకవర్గాల్లో టీడీపీకి చెప్పుకోదగ్గ ఓటుబ్యాంకు ఉంది. ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లు ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించగలవు' అని అభిప్రాయపడ్డారు.

**పవన్‌ను పరామర్శించనున్న ప్రధాని..**

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ప్ర?ధాని పరామర్శించనున్నారు. చంద్రబాబు నివాసం నుంచి ప్రధాని నేరుగా మాదాపూర్‌లోని పవన్ నివాసానికి వెళ్లనున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి కూడా పవన్ ఇంటికి వెళ్తారని భావిస్తున్నారు. మోదీ రాష్ట్రాల పర్యటనలో నేతల ఇళ్లకు వెళ్లటం అరుదని, తొలిసారి అలా వెళ్తున్నారని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. 'కార్యక్రమాలు ఉంటే వాటికి నేరుగా హాజరై ఢిల్లీకి తిరిగివెళ్లడం మాత్రమే ప్రధాని పర్యటన షెడ్యూల్‌లో ఉంటాయి. ఈసారి అటు చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్‌ల నివాసాలకు వెళుతున్నారు' అని అంటున్నారు.

## ఐదు రోజుల ఉత్కంఠకు తెర



చెన్నై, మే 9 క్షణక్షణం ఉత్కంఠ రేపుతూ, ఎప్పటికప్పుడు కీలక మలుపులు తిరుగుతూ, వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఐదు రోజులుగా వేడెక్కిన తమిళ రాజకీయం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 'విజయ్ అను నేను..' అంటూ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధినేత ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం పది గంటలకు ఆయనతో గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు. దశాబ్దాల తర్వాత తొలి ద్రవిడేతర ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ తమిళనాట రికార్డు సృష్టించనున్నారు. వీసీకే, ఐయూఎంఎల్ ఇచ్చిన మద్దతుతో తమిళనాడులో టీవీకే తనకు అవసరమైన మ్యాజిక్ నంబరును శనివారం సాధించింది. ఇప్పటికే కాంగ్రెస్, వామపక్షాల మద్దతును విజయ్ సంపాదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం నానా తంటాలు పడిన ఆ పార్టీ కథ చివరికి శనివారం సుఖాంతమైంది. వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతో టీవీకే సంఖ్యా బలం 120కు చేరుకుంది. తమిళనాడు అసెంబ్లీలో మ్యాజిక్ నంబరు 118.

దీంతో తమకు తగిన మెజారిటీ ఉన్నందున ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని విజయ్ చేసిన వినతిని గవర్నర్ ఆమోదించారు. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలాన్ని వివరించకుండా ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించలేనని తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఇప్పటికే మూడుసార్లు తేల్చి చెప్పారు. శనివారం ఉదయం 11 గంటలకు తమ నిర్ణయం ప్రకటిస్తామని చెప్పిన వీసీకే అధినేత తిరుమావళవన్ నుంచి చాలాసేపటివరకు ఏ స్పందనా లేదు. ఈ లోపు వీసీకే ప్రధాన కార్యాలయం వద్ద భారీగా కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు మోహరించారు. అందరిలో ఉత్కంఠ! ఐదు రోజుల హైడ్రామాకు శనివారమైనా తెర పడుతుందో లేదోనని సందిగ్ధత. ఇంతలో.. గవర్నర్ సాయంత్రం 7.10 గంటలకు కేరళ వెళుతున్నారన్న వార్త మరింత ఉద్విగ్నతకు కారణమైంది. ఆదివారంతో తమిళనాడు 16వ అసెంబ్లీ కాలం వ్యవధి ముగియనున్నందున ఏం జరుగుతుందోన్న టెన్షన్ క్షణక్షణానికి పెరుగుతూ పోయింది. ఇంతలో.. వీసీకే నేతలు మరో ప్రకటన చేస్తూ.. సాయంత్రం 4 గంటలకు తమ నిర్ణయం చెబుతామన్నారు. చెప్పినదానికి ఐదు నిమిషాల ముందే వీసీకే ప్రతినిధులు... టీవీకే నేత ఆదవ అర్జునకు మద్దతు లేఖ అందించారు. బేషరతుగా టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇస్తున్నట్లు గవర్నర్‌కు రాసిన లేఖను వారికి ఇచ్చారు. ఇది జరిగిన కొద్దిసేపటికే ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్(ఐయూఎంఎల్) కూడా టీవీకే ప్రభుత్వానికి బేషరతు మద్దతు ఇస్తున్నట్లు గవర్నర్‌కు లేఖ రాసింది. ఆ లేఖను టీవీకే నేతలు కేఏ సెంగోట్టయ్యన్, అరుణ్‌రాజ్‌కు అందించింది. ఆ వెంటనే విజయ్ గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. విజయ్ వినతి మేరకు సాయంత్రం 5.45 గంటలకు గవర్నర్‌ను కలవాలని లోక్‌భవన్ నుంచి ఆహ్వానం వచ్చింది. విజయ్ బృందం, సీపీఎం నేత షణ్ముగం తదితరులు లోక్‌భవన్‌కు బయలుదేరారు. కానీ ఇంతలోనే గవర్నర్ అపాయింట్‌మెంట్ రద్దయిందని లోక్‌భవన్ నుంచి ఫోన్ రావడంతో మార్గమధ్యలోనే వారు ఆగిపోయారు.

ఈ లోపు గవర్నర్ కేరళ వెళ్తున్నట్లు లోక్‌భవన్ వర్గాలు మీడియాకు చెప్పాయి. దాంతో మళ్లీ ఉత్కంఠ మొదలైంది. టీవీకేకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలు గవర్నర్ తీరును తీవ్రంగా ఖండించాయి. అయితే 6.30 గంటలకు తనను కలవాలంటూ గవర్నర్ కార్యాలయం నుంచి 6.10 గంటలకు విజయ్‌కు ఆహ్వానం అందింది. దాంతో హడావుడిగా బయలుదేరిన విజయ్..6.35 గంటలకు లోక్‌భవన్ లోపలికి వెళ్లారు. గవర్నర్‌తో 1.45 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో విజయ్, టీవీకే నేతలతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు. విజయ్ తనకు మద్దతుగా పార్టీలు ఇచ్చిన లేఖలను గవర్నర్‌కు అందించారు. వాటిని పరిశీలించిన గవర్నర్.. వెంటనే ఉత్తర్వులు సిద్ధం చేయించి, ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను ఆహ్వానించారు.

## 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



హైదరాబాద్,మే9 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియొ కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమీషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరికరాల కొనుగోలు వ్యవహారంపై మంత్రి సత్య ఆదేశం

అమరావతి, మే 9 ఆరోగ్య శాఖలో వైద్య పరికరాల కొనుగోలులో జరిగిన అక్రమాల గురించి 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాలపై మంత్రి సత్యకుమార్ స్పందించారు. మెడికల్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ)లో పరికరాల కొనుగోలు వ్యవహారంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆరోగ్య శాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్‌ను లిఖితపూర్వకంగా ఆదేశించారు. అవసరం లేకపోయినా ఎక్కువ ధరలకు వైద్య పరికరాలను కొనుగోలు చేస్తున్నారని, కొంతమంది సరఫరాదారులకు అనుగుణంగా సాంకేతిక ప్రమాణాలు రూపొందిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డిస్ క్వాలిఫై అయిన కంపెనీలకు తిరిగి అవకాశాలు ఇస్తున్నట్లు వస్తున్న ఆరోపణలపై వెంటనే సమగ్ర నివేదికను సమర్పించాలని కార్యదర్శిని ఆదేశించారు. భవిష్యత్తులో ఆరోపణలకు తావులేకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వైద్య పరికరాల కొనుగోలు జరపాలని మంత్రి ఆదేశించారు.

**నా పాత్ర లేదు: ఈడీ**

'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తా కథనాల నేపథ్యంలో మెడికల్ కార్పొరేషన్ (ఏపీఎంఎ?సఐడీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమోహన్ శనివారం మంత్రిని కలిసి వివరణ ఇచ్చారు. వైద్య పరికరాల కొనుగోలుకు సంబంధించిన సాంకేతిక ప్రమాణాల నిర్ధారణలో తనకు ఎలాంటి పాత్ర లేదని, కేవలం రెండు సందర్భాల్లో సాంకేతిక ప్రమాణాలను పునఃపరిశీలించాలని సూచించానని మంత్రికి తెలిపారు. డెంటల్ పేషెంట్ కుర్చీలకు సంబంధించి ఒక కంపెనీ పేరుతో వారి ప్రమాణాలను వైద్యులు సూచించగా, అవి నిబంధనలకు విరుద్ధం కనుక పునఃపరిశీలించాలని సూచించానని వివరించారు. అలాగే 16 స్లైస్‌తో కూడిన సిటీ స్కాన్ కొనుగోలుకు వైద్యులు సూచించగా, అలాంటి పరికరాల కొనుగోలు, సరఫరా తగ్గిన నేపథ్యంలో పునఃపరిశీలించాలని మాత్రమే సూచించానని, తాను అక్రమాలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు.

## మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ సుద్దపూసేం కాదు..

అయినా 17ఏండ్ల బాలికకు కేంద్ర మంత్రి కొడుకు భయపడతాడా? ఎవరైనా నమ్ముతారా?' అంటూ ప్రశ్నించారు.తెలంగాణ వార్తలుఅనేక కేసులు, లైంగిక ఆరోపణలున్న కొడుకును కేంద్ర మంత్రి వెనుకేసుకురావడంలో అంతర్యమేమిటని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. 15 రోజుల నుంచి తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తంచేశారు. మొన్న జూబ్లీహిల్స్ ఏరియాలో రిటైర్డ్ ఐపీఎస్ భార్యను హతమార్చిన నిందితులు, కరీంనగర్ పీఎంజే గోల్డ్‌షాపులో దోపిడీ దొంగలను ఇంతవరకు పట్టుకోకపో వడం.. మల్కాజిగిరి మహిళా ఏసీపీని 40మంది ఆకతాయిలు వేధించడం చూస్తే రాష్ట్రంలోని గాడి తప్పిన లా అండ్ ఆర్డర్‌కు అద్దంపడుతున్నదని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో బండి సంజయ్ కొడుకు భగీరథ్ కొడుకు లీలలు బయటకు రావడం కలంకలం రేపిందన్నారు. ఆయనపై మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ ఠాణాలో పోక్సో కేసు నమోదైందని తెలిపారు. అక్కడ కేసు నమోదైన వెంటనే భగీరథ్ ఫిర్యాదు మేరకు బాలికపై కరీంనగర్ టౌటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**బండి కొడుక్కో న్యాయం.. బాలికకో న్యాయమా?**

పేట్‌బషీరాబాద్ స్టేషన్‌కు వెళ్లిన బాలిక తల్లిదండ్రులను పోలీసులు ఎనిమిది గంటలు పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టడం శోచనీయమని ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బండి సంజయ్ ఒత్తిడితోనే కరీంనగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ రికార్డు చేశారని ఆరోపించారు. అంటే బాలిక తల్లిదండ్రులకు ఓ న్యాయం? బండి కొడుక్కు ఇంకో న్యాయం? బోధన్ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ కొడుక్కి మరో న్యాయమా? అని ప్రశ్నించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు బీఎన్ఎస్–183 కింద మైనర్ తల్లి స్టేట్‌మెంట్ ఎందుకు రికార్డు చేయలేదు? రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డికి అవినాభావ సంబంధం ఉన్నదనే విస్మరించరా? అని పోలీసులను నిలదీశారు.

# పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ : రాష్ట్రంలోని రైతులు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి( ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న ( మీుఱఓవ ) పంటను గోదాంలకు తరలించాలని డిమాండ్ చేస్తూ రైతులు జడ్చర్ల కల్వకుర్తి జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రైతులకు మద్దతు పలికారు.

ఆయన మాట్లాడుతూ దాదాపు నలభై రోజులుగా రైతులు ధాన్యం, మొక్కజొన్న అమ్మకాల కోసం మార్కెట్లోనే ఉంటున్నారని పంట పండించడానికి రైతు ఎంత కష్టపడతాడో, అంతకంటే ఎక్కువ అమ్ముకోవడానికి కష్టపడాల్సి వస్తుందని పేర్కొన్నారు. పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా పాలనలో రైతులు రోడ్డెక్కల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు.


జడ్చర్ల మార్కెట్లో ఉన్న నలభై వేల బస్తాలు వెంటనే గోదాం కు తరలించాలని డిమాండ్ చేశారు.



మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పంట ఎంత సాగు చేశారు. దిగుబడి మీద అంచనా లేకపోవడం,గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు,గోదాం వంటి అంశాలపై ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# కంటి శస్త్రచికిత్స చేయించుకున్న అక్షయ్ కుమార్..

కొన్నాళ్లు షూటింగ్‌లకు బ్రేక్!



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తాజాగా కంటి శస్త్రచికిత్స చేయించుకున్నట్లు సమాచారం. దృష్టి లోపాలను సరిదిద్దుకునేందుకు ఆయన 'విజన్ కరెక్షన్' సర్జరీ చేయించుకున్నారని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆయన కోలుకుంటూ విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వరుస సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే అక్షయ్ కుమార్, ఇటీవల తన షూటింగ్ షెడ్యూల్స్ పూర్తి చేసిన వెంటనే ఈ చికిత్స చేయించుకున్నట్లు సమాచారం. మే 6న ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ మైనర్ సర్జరీ జరిగినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆపరేషన్ విజయవంతంగా పూర్తవడంతో ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ాా× అఅ ంజూశీటీం జఱసవశీ 2ాా× అఅ ంజూశీటీం జఱసవశీ 2

వైద్యులు కొంతకాలం పాటు లైట్ల వెలుతురు, కెమెరా ఫ్లాష్‌లకు దూరంగా ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. సినిమా షూటింగ్‌ల సమయంలో అధిక వెలుతురు, సెట్స్‌లో ఉండే హై వోల్టేజ్ లైట్స్ కళ్లపై ఒత్తిడి పెంచే అవకాశం ఉండటంతో, పలువురు నటులు ఇలాంటి చికిత్సలు చేయించుకుంటుంటారు. తెలుగు సినీ పరిశ్రమలో కూడా గతంలో నాగార్జున, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలు కంటి చికిత్సలు చేయించుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు అదే తరహాలో అక్షయ్ కుమార్ కూడా ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

అసలు విజన్ కరెక్షన్ సర్జరీ అంటే ఏమిటి అంటే.. చాలామందిలో కనిపించే దగ్గరి చూపు, దూరపు చూపు, బ్లర్ విజన్ వంటి సమస్యలను సరిచేయడానికి చేసే చికిత్సనే 'విజన్ కరెక్షన్' సర్జరీ అంటారు. ఇందులో కంటి ముందు భాగమైన కార్నియా ఆకారాన్ని మార్చడం ద్వారా కాంతి సరిగ్గా రెటీనాపై పడేలా చేస్తారు. దీంతో చూపు స్పష్టంగా మారుతుంది. ఈ సర్జరీల తర్వాత అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్స్‌లపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ముఖ్యంగా ఇది 'అవుట్ పేషెంట్' సర్జరీ కావడంతో, ఎక్కువసేపు ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం ఉండదు. ఇటీవల అక్షయ్ కుమార్ తన కొత్త చిత్రం కేరళం షూటింగ్‌ను కేరళలో పూర్తి చేశారు. ఈ సినిమాలో విద్యా బాలన్, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షెడ్యూల్ ముగిసిన వెంటనే అక్షయ్ కుమార్ తన ఆరోగ్యంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అక్షయ్ కుమార్ చేతిలో పలు భారీ సినిమాలు ఉన్నాయి. వెల్కమ్ టు ది జంగిల్, గోల్‌మాల్ 5, హైవాన్ వంటి ప్రాజెక్టులతో పాటు మరాఠీ చిత్రం వేదత్ మరాఠే వీర్ దౌడ్లే సాత్ లో కూడా నటిస్తున్నారు.

# కారంపూడిలో బీసీవై పార్టీలో చేరికలు

...దేవుండ్ల పిచ్చయ్యకు మండల కన్వీనర్ బాధ్యతలు



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి మే 9:
పల్నాడు జిల్లా,మాచర్లనియోజకవర్గంలోని కారంపూడి మండలంలో భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై)లో చేరికలు జరిగాయి. సామాన్య వర్గాలకు అధికారం కల్పించాలనే లక్ష్యంతో పార్టీ వ్యవహరిస్తోందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరుతున్నట్లు దేవుండ్ల పిచ్చయ్య తెలిపారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కన్వీనర్ డాక్టర్ గుండాల సైదులు సమక్షంలో దేవుండ్ల పిచ్చయ్య తన అనుచర వర్గంతో కలిసి బీసీవై పార్టీలో చేరారు. కారంపూడి మండలం,మాచర్ల నియోజకవర్గం కుల ఆధిపత్యాల కారణంగా అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితులు ఎదుర్కొంటోందని,సామాన్య ప్రజలకు న్యాయం జరిగే వేదికగా బీసీవై పార్టీ నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.పార్టీలో చేరిన దేవుండ్ల పిచ్చయ్యకు పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సైదులు యాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.అనంతరం ఆయనను కారంపూడి మండల కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా డాక్టర్ సైదులు యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వాలను ఎండగట్టి అభివృద్ధి దిశగా ప్రాంతాన్ని నడిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కుల ప్రస్తావన లేకుండా బహుజనులంతా ఒక్కటేనని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,సామాన్య వర్గాలకే అధికారం దక్కాలనే లక్ష్యంతో ఉద్యమ కార్యాచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. మహాపురుషుల త్యాగాలను కార్యరూపంలో చూపించేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దండగల ఇస్సాకు,దేవుండ్ల ఏసుబాబు తదితరులు,దేవుండ్ల పిచ్చయ్య అనుచర వర్గం పాల్గొన్నారు.

# సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 9
టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా సెక్రటేరియట్ లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బండి రమేష్ ని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనందుకు అభినందించారు. పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు కార్పొరేషన్ చైర్మన్ గా కమ్మ కులానికి తగిన రీతిలో సేవలు అందించాలని ప్రభుత్వ సహకారంతో కులంలోని పేదలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ధర్మారెడ్డి కాలనీలో ఘనంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 9వసంతనగర్ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–2లో బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో, బండి రమేష్ సహకారంతో మరియు మాకి నేని యాకనారాయణ (వినోద్) – విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది.

ముఖ్య విశేషాలు:

అపూర్వ స్పందన: కూకట్‌పల్లిలోని వివిధ కాలనీల నుండి సుమారు 230 మంది ప్రజలు తరలివచ్చి ఈ ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు.

వైద్య సేవలపై ప్రశంసలు: బసవతారకం ఆసుపత్రి వైద్య బృందం రోగులకు ఓపికగా పరీక్షలు నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేస్తూ అందించిన సేవలు ప్రజల మన్ననలు పొందాయి.

అభినందనలు: బండి రమేష్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మాకినేని యాకనారాయణ (వినోద్) ని ప్రత్యేకంగా అభినందించారు.ప్రముఖుల సమక్షం: ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ రెడ్డి, తుమ్ము వేణు, చావ శ్రీనివాస్, కిలారు శ్రీనివాస్ బాబు, కామినేని వాసు, సాయితులసి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హిందూ దేవాలయాలపై జీఎస్టీ రద్దు చేయాలి

భక్తుల మనోభావాలను గౌరవించాలి : కాంగ్రెస్ నాయకుడు గాదె శివ



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 9హిందూ దేవాలయాల్లో దర్శనం, అర్చనలు, కొబ్బరికాయలు కొట్టడం వంటి ఆధ్యాత్మిక ఆచారాలపై జీఎస్టీ లేదా ఇతర పన్నులు విధించడం పట్ల భక్తుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మోడీ సార్, హిందూ దేవాలయాల్లో దర్శనం, అర్చనలపైనా పన్నులు వేస్తే సాధారణ భక్తుడు ఎలా భక్తి చేయగలడు? హిందూ సోదరుల మనోభావాలను గౌరవించి దేవాలయాలపై జీఎస్టీ విధానాన్ని పునరాలోచించాలి" అని కోరారు.దేవాలయాలు వ్యాపార కేంద్రాలు కాదని, అవి భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని ఆయన పేర్కొన్నారు. ఇతర మత ప్రార్థనా స్థలాల విషయంలో ఇలాంటి పరిస్థితులు కనిపించకపోతే, హిందూ దేవాలయాలపై మాత్రమే పన్నుల భారం పడుతోందనే భావన భక్తుల్లో కలుగుతోందన్నారు.ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం హిందుత్వ పేరుతో రాజకీయాలు చేసే బిజెపి నాయకులు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని గాదె శివ సూచించారు. హిందూ భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవాలయాలపై జీఎస్టీ విధానాన్ని వెంటనే రద్దు చ

# మే 16 నుండి బందుకు పిలుపునిచ్చిన హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 9
గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ వారు శనివారం సెంట్రింగ్ యూనియన్ వారి హక్కుల కోసం మే 16 నుండి సెంట్రింగ్ వర్క్ బంద్ కార్యక్రమంలో పాల్గొనాలని మన మూసాపేట్ పూర్వ కార్పొరేటర్ గ్రేటర్ హైదరాబాద్ నాలల్ల అభివృద్ధి పరిరక్షణ పూర్వ సభ్యులు మున్నూరు కాపు సంఘం సలహాదారులు సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ జనతా నగర్ సలహాదారులు బిఆర్ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు మూసాపేట్ పగడాల బాబురావు కి మెమొరండం అందించి ఈ యొక్క సెంట్రింగ్ కాంట్రాక్ట్ వర్క్ బంద్ కార్యక్రమంలో జయప్రదం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు వై. మేఘనాదం(తేజ) టీ పాల్గొనరావు ఓరిసి పాల్గొన రావు పి దేవరాజు ఎన్ రవి పెద్దింటి కృష్ణ మన్మధ రావు ఎండి ఏజాజ్, సభ్యులు పాల్గొన్నారు

## శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళు_న్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం.



## రౌడీ జనార్ధన్ నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల


టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే కానుక అందించింది. యువ దర్శకుడు రవికిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన్. వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్ధన్'. విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. 'విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు' అని తెలిపారు.

## రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా




వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. '

## విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల







టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల

ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్-అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

## చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్..




బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆఖ్రీ సవాల్'మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది.ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం 'ఇండియన్ సైన్ లాంగ్వేజ్' సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

## శరణ్యా ప్రదీప్..నేను



బాధలోనైనా నవ్వుతుంది. గాయపడినా మౌనంగా ఉంటుంది. కానీ ఆమె మౌనానికీ ఓ కథ ఉందంటూ రాబోతుంది 'నేను' చిత్రం. 'కథాసుధ' పేరిట వైవిధ్యమైన కథలతో ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ అలరిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రూపొందిందే 'నేను'. సీనియర్ నటి జయసుధ కుమారుడు, నటుడు నిహార్ కపూర్ దర్శకత్వం వహించారు. శరణ్యా ప్రదీప్ ప్రధాన పాత్రలో నటించారు.

ఈ చిత్రం మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాబోతుంది. ఈ సందర్భంగా జయసుధ 'స్త్రీ అంటే ఓర్పు.. ప్రతి క్షణం బాధ్యతల గురించి ఆలోచిస్తుంటుంది' అంటూ ఓ వీడియోను విడుదల చేశారు. జేఎస్‌కే ప్రొడక్షన్స్ హౌస్ సంస్థ నిర్మించింది.